keratam.in

# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)

www.digital.keratam.in





పాత గొమ్మురు ఇసుక ర్యాంప్ సమీపంలో గోదావరి వరద ఉధృతిని పరిశీలిస్తున్న రేగా కాంతారావు



- భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 44అడుగులు...
- గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా
- బూర్గంపహాడ్ తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

# గోదావరి పరవళ్లు




## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు..

**శామ్/బూర్గంపహాడ్, జూలై20(కెరటం ప్రతినిధి)**

గత కొద్దీ రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న జోరు వర్షలతో భద్రాచలం గోదావరి పరవళ్లు తొక్కుతుంది. జోరు వానలు ఏజెన్సీని ముంచెత్తుతుండటంతో పలు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పక్క రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్‌తో పాటు మహారాష్ట్ర, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గంట గంటకి గోదావరి వరద ఉధృతి పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం 7గంటలకు గోదావరి 44 అడుగులకు చేరుకొని ఉదృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇది మరింత పెరిగే అవకాశం ఉందని జిల్లా అధికార యంత్రాంగం భావించి లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.



**భద్రాచలం వద్ద 44 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం...**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తోంది. బుధవారం రాత్రి 35 అడుగుల వద్దన్నా గోదావరి, గురువారం సాయంత్రం ఏడు గంటల సమయానికి సుమారు 44 అడుగులకు చేరింది. గోదావరి బేసిన్లోని ప్రాజెక్టులకు వరద ప్రవాహం గంట గంట పెరుగుతుండడంతో భద్రాచలం వద్ద గోదావరి వరద మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు.

**మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు...**

భద్రాచలం గోదావరి పోటెత్తిన క్రమంలో అధికారుల అప్రమత్తమయ్యారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో వరద ప్రవాహం 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. శుక్రవారం ఉదయానికి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి చేరుతుందని అంచనా...

**గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా**

భద్రాచలంలో గంట గంటకు పెరుగుతున్న గోదావరి వరదపై అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అధికారుల ఆదేశించారు. గురువారం బూర్గంపహాడ్ మండల పరిధిలో గల పాత గొమ్మురు ఇసుక ర్యాంప్ సమీపంలో గోదావరి వరద ఉదృతిని డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ వినయ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా

# బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వాలి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, జూలై20(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రంలో బీసీ కులవృత్తుల వారికి లక్ష రూపాయల రుణ సహాయం అంటూ కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారని,బీసీలకు కావాల్సింది రాజ్యాధికారంలో వాటా అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభాలో 50 శాతానికి పైగా బీసీలు ఉంటే కేవలం 23 మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉండటమేంటని ప్రశ్నించారు. బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం అసెంబ్లీ స్థానాలు కేటాయించడంలో ఆధిపత్య పార్టీలు విఫలమయ్యారని విమర్శించారు.

సుమారు మూడు లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో చేతి,కుల వృత్తుల అభివృద్ధికి కేవలం 100 కోట్లు కేటాయించడమంటే బీసీలను మరోసారి మోసం చేయడమేనన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడంలో ప్రభుత్వం



విఫలమైందని, దళిత బంధు బీఆర్ఎస్ బంధుగా మారిందని ఎద్దేవా చేశారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ బీసీలకు 60 అసెంబ్లీ స్థానాలకు పైగా ఇస్తుందని తెలిపారు.ఈరోజున అన్ని పార్టీలు బీసీ జపం చేస్తున్నాయంటే దానికి కారణం బీఎస్పీ అని మునుగోడు ఉప ఎన్నికల్లో అన్ని పార్టీలు అగ్రవర్ణాల వారికి టిక్కెట్ ఇస్తే ఒక్క బీఎస్పీ మాత్రమే బీసీ వ్యక్తికి టిక్కెట్ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళా కన్వీనర్లు కేతిని కుమారి, కోలా మల్లికా,ఏడెల్లి మర్థమ్మ,ఆశాలు,భూక్యా సరోజ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్ట్-చెక్ పుస్తకం విడుదల

- తెలుగులో తొలి ఫ్యాక్ట్ చెకింగ్ పుస్తకం ఆవిష్కరణ
- తప్పుడు సమాచారం, అబద్ధపు సమాచారాన్ని ఎదుర్కొనేందుకు ఉపయోగపడే పుస్తకం
- చీప్ ఫేక్ నుంచి డీప్ ఫేక్ వరకూ అన్నివిషయాలపై లోతైన విశ్లేషణ
- తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి




**హైదరాబాద్, జూలై20(కెరటం ప్రతినిధి)**

తెలుగులో మొట్టమొదటి ఫ్యాక్ట్ పుస్తకం "ఫ్యాక్ట్ చెక్ చేయడం ఎలా.. చీప్ ఫేక్ నుంచి డీప్ ఫేక్ దాకా" అనే పుస్తకాన్ని ప్రముఖ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి బుధవారం హై కోర్టు ఆవరణలో ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని సీనియర్ జర్నలిస్ట్, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి, ఫ్యాక్ట్ చెకర్, ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ సత్యప్రియ బిఎన్ లు కలిసి రచించారు. ప్రస్తుతం మన చుట్టూ ఉన్న సమాజంలో సోషల్ మీడియా ప్రాధాన్యం ఎంతో పెరిగిపోయింది. ఇందులో ప్రధానంగా తప్పుడు సమాచార వ్యాప్తి ఎక్కువగా ఉంటోంది. అలాంటి తప్పుడు సమాచారాన్ని ఎలా ఎదుర్కోవాలి ? దానికోసం మనం తెలుసుకోవాల్సిన అంశాలపై "ఫ్యాక్ట్ చెక్ చేయడం ఎలా.. చీప్ ఫేక్ నుంచి డీప్ ఫేక్ దాకా" పుస్తకం అద్భుతమైన అవగాహన కల్పిస్తుంది.

ఈ సందర్భంగా జస్టిస్ బి విజయసేన్ రెడ్డి మాట్లాడుతూ... ఫ్యాక్ట్ చెక్‌కు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు నాకు చాలా ఆనందంగా వుంది, ఫ్యాక్ట్ చెక్‌ను ప్రచారం చేయాలనే ఆలోచన పట్ల నేను సంతోషిస్తున్నాను. ప్రజలలో పెరుగుతున్న అవగాహన మరియు ఎప్పటికప్పుడు విస్తరిస్తున్న సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో, వాస్తవాలను తనిఖీ చేసే ఒక వ్యవస్థను కలిగి ఉండటం ఎంతో అవసరం, తద్వారా ఆసక్తి ఉన్నవారందరికీ ప్రయోజనం చేకూరుతుంది. ఏ ఒక్కరినో శక్తివంతం చేయకుండా వ్యవస్థ సమతుల్యంగా నడవాలి కాబట్టి ప్రతి ప్రొఫెషనల్ మరియు ప్రతి కార్యాచరణకు కొంత బాధ్యత అనేది ఉండాలి. వార్తలు మరియు తప్పుడు సమాచారం తప్పుడు రిపోర్టింగ్, ఉద్దేశపూర్వకంగా హానికరమైన ప్రచారం చేయడం వంటి సంఘటనల గురించి మనందరికీ తెలుసు. అందువలన, తప్పుడు రిపోర్టింగ్, తప్పుడు సమాచారం యొక్క బాధితులకు ఒక వేదికను కలిగి వుండాలి మరియు అందుకు ఈ ఫ్యాక్ట్ చెక్ పుస్తకం చాలా ఉపయోగకరంగా ఉంటుంది, చాలా వరకు వారి మనోవేదనలను వెల్లడి చేయడంలో వారికి సహాయపడుతుంది. మనందరికీ తెలుసు, తప్పుడు సమాచారం, నివేదికల వల్ల బాధితులైన వ్యక్తులు ఎక్కువగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తారు, ఈ ఫ్యాక్ట్ చెక్‌ను ఒక మధ్యవర్తిత్వ వ్యవస్థగా నేను భావిస్తున్నాను మరియు తటస్థ వ్యక్తులుగా ఉండే ఈ భావనను సమాజానికి మరియు భాగస్వామ్యులందరికీ ప్రమోటర్లు మంచి సేవలను అందిస్తారని భావిస్తున్నాను. బాధితులకు మరియు పోలీసు మరియు న్యాయస్థానాల వంటి వ్యవస్థల మధ్య, మధ్యవర్తులు అందుబాటులో ఉంటే, అది బాధితునికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది, ప్రజా ప్రయోజనాలకు అది ఉపకరిస్తుంది. ప్రెస్ అనేది రాజ్యాంగానికి ఒక విధంగా కాపలా దారుగా పనిచేస్తూ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఒక ముఖ్యమైన భూమికను పోషిస్తున్నది కాబట్టి, కొంత కౌంటర్ చెక్ మెకానిజం కూడా ఉండాలి మరియు ఈ ఫ్యాక్ట్ చెక్ పుస్తకం అనేది అనేక మందికి మరియు ఖచ్చితంగా తప్పుడు రిపోర్టింగ్ మరియు తప్పుడు సమాచారం బాధితులకు ప్రయోజనం చేకూరుస్తుందని నేను భావిస్తున్నాను."

పుస్తకావిష్కరణ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ జర్నలిజం విభాగాధిపతి, సామాజిక శాస్త్రాల డీన్ ప్రొఫెసర్ కె స్టీవెన్‌సన్ మాట్లాడుతూ.. "చీప్ ఫేక్ నుంచి డీప్ ఫేక్‌ల వరకు ఈ పుస్తకం ప్రకృతి వైపరీత్యాలు, పబ్లిక్ ప్రచారాలు మరియు మహమ్మారి సమయంలో ఏం జరుగుతుందనే విషయాలపై అవగాహన కల్పిస్తుంది." అని పేర్కొన్నారు.



# గోదావరి పరవళ్లు...

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు లోతట్టు ప్రాంతంలోని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలించేయాలని ఆదేశించారు. వరదల కారణంగా అధికారులు ఎవరూ కూడా సెలవులు పెట్టొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహడ్ ఎస్ఐలు సంతోష్, శ్రీను నాయక్, స్థానిక సర్పంచ్ భూక్య శ్రావణి, జిల్లా నాయకులు కామిరెడ్డి రామ కొండారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పీఏసిసి చైర్మెన్ బిక్కసాని శ్రీనివాస్ రావు, మండల యూత్ ప్రసిడెంట్ గొనెల నాని, సారపాక టౌన్ ప్రసిడెంట్ కోనకంచి శ్రీను, పలువురు పాల్గొన్నారు.

**ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు : బూర్గంపహాడ్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి**



భారీ వర్షాలు, గోదావరి వరదల క్రమంలో మండల కేంద్రంలోని బూర్గంపాడులో ఫ్లైట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తహసీల్దార్ భగవాన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎగువ నుండి గోదావరికి భారీగా వరద వచ్చి చేరుతుంది. అదేవిధంగా గోదావరి నది అనుబంధ నదులు, ఉపనదులు ఉప్పొంగి ప్రవహిస్తూ గోదావరిలో కలుస్తున్నాయి. దీనివల్ల భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం అంతకంతకు పెరుగుతూ ఉండటంతో గోదావరి వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అయన తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గోదావరి వరద ప్రభావిత ప్రాంత ప్రజల సహాయార్థం తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు ఏదైనా సమస్య ఉన్నట్లయితే 8142779232 నెంబర్ ను సంప్రదించాలని తహసిల్దార్ భగవాన్ రెడ్డి కోరారు.



## ఎండి.రహీముద్దీన్‌కు ఎండి.రజాక్ నివాళి..

**శామ్, జూలై20(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్య నగర్ కాలనీ పంచాయతీ ఆఫీస్ పరిధిలో నివాసం ఉంటున్న ఎండి.రహీముద్దీన్,(71) 5-షాఫ్ట్ నందు మైనింగ్ సర్దార్‌గా చేసి రిటైర్డ్ అవడం జరిగింది. ఆయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందారు. వారికి భార్య, ముగ్గురు కుమారులు, వారు గతంలో 30 సం. నూర్ భాషాలకు మండల అధ్యక్షునిగా పనిచేశారు. వారి భౌతికకా యానికి, కొత్తగూడెం ఏరియా టిబిజికేస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, టిబిజికేయస్ శ్రేణులతో కలిసి వారి స్వగృహంలో వారి పార్థివ దేహానికి అశ్రు నివాళలర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ఎం.డి.సత్తార్ పాష, మైనుద్దీన్, ఖాదర్ బాబా, అస్లాం, నజీర్, ముస్తఫా, మసూద్, ఫయాజ్, అబ్దుల్ రెహమాన్, మున్నా, వినయ్, జాఫర్, గఫూర్, జానీ, మస్తాన్, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.